పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీలు కిరణ్‌ఖరే, శబరీష్

భూపాలపల్లి రూరల్/ ములు గు రూరల్, అక్టోబర్ 21: దేశ రక్షణ కోసం ప్రాణా లు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యా గాలు చిరస్మరణీయమని కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీలు కిరణ్‌ఖరే, శబ రీష్ అన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకుని సోమ వారం భూపాలపలి జిల్లా అర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కా ర్యాలయంలోని అమరవీరు ల స్తూపం వద్ద, స్మృతి పరేడ్‌లో భాగంగా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ, ఓఎస్‌డీ బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ములుగు హెడ్‌క్వార్టర్స్ ఆవరణలోని స్తూపం వద్ద ఎస్పీ శబరీష్, అదనపు ఎస్పీ సదానందం అమరులకు ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ ప్రజా అవసరాలు, సంర క్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్‌శాఖ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలోనూ పోలీస్ వ్యవస్థ కీలకంగా పని చేస్తుందని తెలిపారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు ప్రజలకు పోలీ సులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యే క కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున ఎ లాంటి సహాయ సహకారాలైన అందిస్తామని హామీ ఇచ్చారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ సమావేశం నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి అవసరాలైనా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి, నారాయణనాయక్, రాములు, రవీందర్, సీఐలు శ్రీని వాస్, కుమార్, షేక్‌మస్తాన్, ఎస్సైలు వెంకటేశ్వర్‌రావు, తాజొద్దీన్, టీవీ సూరి, హరీశ్, ఆర్ఎస్సైలు గోపీచంద్, నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన రైస్ మిల్లర్స్

మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు

ములుగురూరల్, అక్టో బర్ 21 : మంత్రి సీతక్కను ఆమె క్యాంపు కార్యాలయం లో సోమవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బా దం ప్రవీణ్‌తో పాటు సభ్యు లు మర్యాదపూర్వకంగా కలి సి పుష్పగుచ్ఛం అందజేశా రు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్ని కైన అధ్యక్ష, కార్యదర్శులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రైతుల అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసో సియేషన్ నిరంతరం శ్రమించి ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా సహకరిం చాలని మంత్రి సూచించారు. రైస్ మిల్లర్స్ తమ సమస్యలపై మంత్రితో మాట్లాడి పరి ష్కరించేలా కృషి చేయాలని కోరారు. గౌరవ అధ్యక్షుడు పల్లెపాలి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదర్‌రెడ్డి, కోశాధికారి మోహన్, సభ్యులు హరినాథ్, సుదర్శన్‌రెడ్డి, రఘోత్తం, భద్రయ్య, లక్ష్మీనారాయణ, శ్రవణ్‌కుమార్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 21: ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట ప్రకారం పరి ష్కరించాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి తో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో పరిష్కరి స్తామని వారికి భరోసా కల్పించారు. ప్రజాదివస్‌లో 15 ఫిర్యాదులు అందగా ఫిర్యా దుదారుల అర్జీలు, వారి వివరాలు పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి బాధి తులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ధర్నా చేస్తున్న విద్యార్థులు

ములుగురూరల్, అక్టో బర్ 21: పెండింగ్ స్కాలర్ షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయా లని డిమాండ్ చేస్తూ డీఎస్ఏ విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్ఏ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పుల శివ, జిల్లా కోకన్వీనర్ శరత్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు నష్టపోవాల్సి వస్తోందన్నారు. విద్యార్థుల ధర్నాతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సీఐ శంకర్, ఎస్సై వెంక టేశ్వర్‌రావు చేరుకొని డీఎస్ఏ నాయకులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

మారుమూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం
- రాష్ట్ర మంత్రి సీతక్క

వెంకటాపూర్ : కంప్యూటర్ ఉపయోగించే విధానాన్ని పిల్లలకు నేర్పిస్తున్న మంత్రి సీతక్క, పక్కన కలెక్టర్ దివాకర

గోవిందరావుపేట/ తాడ్వాయి/ వెంకటాపూర్/ ఏటూరునాగారం, అక్టోబర్21 : ఏజెన్సీలోని మారు మూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె కలెక్టర్ టీఎస్ దివాకరతో కలిసి గోవిందరావుపేట, తాడ్వాయి, వెంక టాపూర్, ఏటూరునాగారం మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గో విందరావుపేట మండలం చల్వాయి గ్రామ జాతీయ రహదారి నుంచి లక్నవరం సరస్సు వరకు రూ.3.60 కోట్లతో మరమ్మతు పనులను ప్రారంభించారు. అనం తరం గోవిందరావుపేట నేషనల్ హైవే నుంచి ఎల్బీన గర్ మీదుగా దుంపిల్లగూడెం వరకు రూ.1.58 కోట్లతో రహదారి మరమ్మతులు, బాలాజీనగర్ క్రాస్ నుంచి సండ్రగూడెం లక్ష్మీపురం వరకు రూ.1.20 కోట్లతో, పాపయ్యపల్లి బాలాజీనగర్ క్రాస్ నుంచి పాపయ్యపల్లి గ్రామం మీదుగా మొద్దులగూడెం గ్రామానికి రూ.70 లక్షలతో, మొద్దులగూడెం జంక్షన్ నుంచి కర్లపల్లి వరకు రూ.1.28 కోట్లతో, గాంధీ నగర్ గ్రామంలో రూ.30 లక్షల నిధులతో ప్రత్యేక మరమ్మతులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం 13 మంది లబ్ధిదారు లకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. తాడ్వాయి మండలం పంబాపురం, భూపతిపురం గ్రామాలకు సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ నిధులతో రోడ్ల నిర్మాణానికి మంత్రి పనులను ప్రారంభించారు. మండలకేంద్రం లోని రైతు వేదిక భవనంలో 35 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. అనంతరం మేడారంలోని శివరాంసాగర్ చెరువు నుంచి వీఐపీ బస్టాండ్ మీదుగా మేడారం వరకు, స్తూపం నుంచి సారలమ్మ గుడి వరకు రూ.2 కోట్లతో, స్తూపం నుంచి ఊరట్టం వరకు రూ.2 కోట్లతో రోడ్ల నిర్మాణంతో పాటు ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కాల్వపల్లి వరకు ఉన్న బీటీ రోడ్డుకు రూ.2.50కోట్లతో ప్రత్యేక మరమ్మతులు చేసేందుకు నిధులు కేటాయించగా పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందని, త్వరలోనే అమలు చేస్తుందని తెలిపారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామం లో 29మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ము బారక్ చెక్కులను మంత్రి అందజేశారు. అలాగే షాపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల సహాయ కార్య దర్శి ముద్రబోయిన రఘు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంత్రి సీతక్క బాధిత కుటుంబానికి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కంప్యూటర్‌ల్యాబ్, సీఎస్ఆర్ నిధులు మారిటెక్ ఐటీ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన పది కంప్యూటర్లను కలెక్టర్ దివాకరతో కలిసి మంత్రి ప్రారంభించారు. విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని, విద్యను నేర్చుకోవడానికి ప్రయత్నించా లని మంత్రి అన్నారు. అన్ని కులాల విద్యార్థులు ఒకే చోట విద్యనభ్యసించడానికి ఇటీవల ఇంచర్ల గ్రామ సమీపంలో రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ములుగు నియోజకవర్గంలో రూ.21.56 కోట్ల సీఆర్ఆర్, ఎంఆ ర్ఆర్‌తో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని తెలి పారు. డిసెంబర్ 9లోగా రూ.రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేయనున్నట్లు చెప్పారు.

ప్రపంచాన్ని ఆకర్షించేది టూరిజం

రామప్పలో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ కంపె యిన్‌ను సోమవారం సాయంత్రం మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచాన్ని ప్రస్తుత కాలంలో టూరిజం ఆకర్షిస్తుంద న్నారు. కాకతీయులు త్రిబుల్ టీని పాటించారని ఎక్కడ ఊరును అభివృద్ధి చేయాలంటే అక్కడ గుడి, చెరువు నిర్మించారని తెలిపారు. ప్రొఫెసర్ పాండురంగారావు రామప్ప అభివృద్ధి పనుల్లో 40 ఏండ్ల నుంచి పాలు పంచుకుంటున్నారని, రామప్పకు యునెస్కో గుర్తింపు రావడంలో ఆయన ప్రత్యేక కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా పాండురంగారావు దంపతులను మంత్రి సన్మానించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్ర మాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ, నాయకులు శ్రీకాంత్, నాగేందర్, చింత క్రాంతి, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్, డీఈవో పాణిని, మారిటెక్ ఐటీ కంపెని ప్రతినిధులు నందమో హన్, మనోజ్‌కుమార్, హెచ్ఎం రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఫరీదాబేగం, వెంకటాపూర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో రాజు, ఆర్ఐ రమేశ్, వెంకటాపురం మండల నాయకులు బండి శ్రీనివాస్, భగవాన్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రాజి రెడ్డి, రమేశ్, డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై సతీశ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రావు, శ్రీనివాస్, బాబు, టూరిజం గైడ్స్, టూరిజం, పురా వస్తు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 21: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లోని సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి అడ్వాన్స్ శిక్షణ కేంద్రంలో 6 కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఈ కోర్సుల్లో 172 సీట్లు ఉన్నాయని, ఇప్పటి వరకు 43 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకా శం ఉందని తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణ కు డీపీవో, డీఆర్డీవోను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు వివరించారు. 24న కలెక్టరేట్‌లో టె స్ట్, ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులతో అడ్వాన్స్ ట్రైనింగ్ కోర్సులపై అవగాహన సదస్సు ఏర్పాటు చే యనున్నట్లు చెప్పారు. వివరాలకు 8985100563 నంబర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన ఆశా కార్యకర్త ల దినచర్య పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజావాణి సమస్యలు, ఫిర్యాదులను త్వరగా పరి ష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహు ల్‌శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించి గ్రీవెన్స్‌లో ఆయన ప్రజల నుంచి 35 దర ఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి ఎండార్స్ మెంట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఫిర్యాదుల పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోండి

పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని టీజీఎండీసీ అధికారులను కలెక్టర్ ఆదే శించారు. సోమవారం ఆయన రెవెన్యూ, పోలీస్, టీ జీ ఎండీసీ, మైనింగ్, రవాణా, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, భూ గర్భ జలాలు తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. గతంలో ఇసుక తీయడానికి అనుమ తి ఇచ్చిన అన్నారం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుల్లో పర్మాలు, వరదల వల్ల అనుమతి ఇచ్చిన మేరకు ఇసుక తీయలేకపోయారని, తిరిగి అనుమతి ఇచ్చేందుకు టీజీ ఎండీసీ ఎండీకి సిఫారసు చేయాలని సూచించారు. అధిక ఇసుక లోడుతో వెళ్తున్న వాహనాల నుంచి ఇసుకను సంబంధిత మండల తహసీల్దార్ పర్యవేక్షణ లో దిగుమతి చేసి ప్రభుత్వ కార్యక్రమాకు వినియోగిం చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో కా టారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జూమ్లానాయక్, డీపీవో నారాయణరావు, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, డీఈవో రాజేందర్, డీఎంహెచ్‌వో మధుసూదన్, ఇంటర్మీడియట్ నోడల్‌అధికారి వెంకట య్య, ఉపాధి కల్పనాధికారి శ్యామల ఆర్డీవో మంగీలా ల్, మైనింగ్ ఏడీ జయరాజ్, టీజీఎండీసీ పీవో శ్రీరా ములు, డీపీఓ నారాయణరా వు, రవాణా శాఖ అధి కారి సంధాని, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రావు, ఇరిగేషన్ డీఈ ఉపేందర్‌పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలి

జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి చంద్రశేఖర్

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న చంద్రశేఖర్

గణపురం, అక్టోబర్ 21: విద్యార్థులు పరీక్ష లంటే భయపడొద్దని, ఎ లాంటి ఒత్తిడికి గురికా కుండా పరీక్షలు రాయా లని జిల్లా ఉమ్మడి పరీక్ష ల కార్యదర్శి ఒంటేరు చంద్రశేఖర్ అన్నారు. అసెస్మెంట్ (ఎస్ఏ-1) పరీక్షలు జరుగుతుండగా సోమవారం ఆయన మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠ శాలలను తనిఖీ చేసి మాట్లాడారు. ఈ నెల 28 వరకు జరగనున్న పరీక్షల జవాబు పత్రాలను ఉపాధ్యాయులు నవంబర్ 2న మూల్యాంకనం చేసి ఫలి తాలు ప్రకటించాలన్నారు. నవంబర్ 5న మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. నవంబర్ 16న తల్లిదండ్రులతో టీచర్లు సమావేశం నిర్వహించి విద్యార్థుల మార్కుల ఆధారంగా వారి ప్రతిభను చర్చించి ప్రోగ్రెస్ కార్డులు అందజేయాలని సూచించారు. ఆయన వెంట డీసీఈబీ సహా య కార్యదర్శి శనిగరపు భద్రయ్య, ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

వినతులు స్వీకరిస్తున్న ఏసీ సంపత్‌రావు

ములుగురూరల్, అక్టోబర్ 21: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అదనపు కలె క్టర్ సంపత్‌రావు వినతులు స్వీక రించారు. మొత్తం 42 దరఖా స్తులు వచ్చాయని, వాటిని సత్వ రమే పరిస్కరించాలని, తిరస్క రించిన వాటికి సైతం పూర్తి సమాచారంతో వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

25న జాబ్ మేళా

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 21: జిల్లాలోని నిరుద్యోగులకు ఈ నెల 25న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆరూరి శ్యామల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ ప్రైవేట్ సంస్థలో పనిచేసేందుకు 50 మందిని జాబ్ మేళాలో ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటలకు ఆసక్తి గల అభ్యర్థులు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9701078288, 9502468800 నంబర్లను సంప్రదించాలన్నారు.

మేడిగడ్డ బరాజ్‌కు 82,330 క్యూసెక్కుల వరద

మహదేవపూర్, అక్టోబర్ 21 : కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి లక్ష్మీ (మేడిగడ్డ)బరాజ్‌కు వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. సోమవారం బరాజ్ ఇన్‌ఫ్లో 82,330 క్యూసెక్కులు రాగా, 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం రి వర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 89.90 మీటర్ల ఎత్తులో ఉంది. వరద ప్రవాహం తగ్గే అవ కాశం ఉందని భారీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.

రాష్ట్ర స్థాయికి ప్రజ్వలారెడ్డి ఎంపిక

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 21 : వరంగల్ జిల్లాలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అక్టోబర్ 20న ఉమ్మడి వరం గల్ జిల్లా తైక్వాండో -17 సెలక్షన్స్ నిర్వహించగా భూపా లపల్లిలోని కేటీపీపీ కాలనీకి చెందిన ప్రజ్వలారెడ్డి 47కిలోల ఫైటింగ్ విభాగంలో పాల్గొని రాష్ట్ర స్థాయి కి ఎంపికైంది. ఈ సందర్భంగా డీఈవో రాజేందర్, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా సెక్రటరీ రమేశ్, కోచ్ కొమ్ముల శ్రీకాంత్ సోమవారం ప్రజ్వలారెడ్డిని అభినందించారు.

డీసీవోగా కాటారం గిరిజన కళాశాల ప్రిన్సిపాల్

ప్రిన్సిపాల్ లాలును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కాటారం, అక్టోబర్ 21 : కాటారం గిరిజన సాంఘిక సంక్షేమ బాలు ర కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న బీ లాలు ను గురుకులాల జిల్లా సమన్వయ అధికారి (డీ సీవో)గా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర గిరిజన గురుకులాల కార్యదర్శి ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన బాలుర కళాశాల అధ్యాపకులు, స్థానిక బాలికల కళాశాల అధ్యాపకులు, సిబ్బంది సోమవారం లాలును శాలు వాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గురు కుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు బలరాములు, వెంకటయ్య, రజనీకాంత్, సంపత్, రాజయ్య, మహేందర్, శ్రీనివాస్, వెంకట్, వీరయ్య, మల్లయ్య, సత్యనారాయణ, కల్పన పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నర్సయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న రవీందర్

చిట్యాల, అక్టోబర్ 21 : మండల కేంద్రానికి చెందిన ము త్యాల నర్సయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ మృతదేహానికి నివాళు లర్పించి బాధిత కుటుం బ సభ్యులను పరామ ర్శించారు. పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, నాయకులు పిట్ట సురేశ్, బైరం భద్రయ్య, పాడ్రాల వీరస్వామి, రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, కట్కూరి రాజేందర్, పిట్టల రాజమౌళి, కోడెల నంది, ముసపురి రవీందర్ ఉన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి భూ దందాపై ఫిర్యాదు

ములుగురూరల్, అక్టోబర్ 21: గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొమురెల్లి భూమిరెడ్డి అక్రమంగా తన భూమిని ఆక్రమించాడని కలెక్టర్, ఎస్పీకి సోమవారం ములుగులోని పాల్ సాబ్‌పల్లికి చెందిన పత్తి కోటేశ్వర్‌రావు ఫిర్యాదు చేశాడు. బాధితుడు మాట్లా డుతూ.. తన వ్యవసాయ భూమిని ఆక్రమించాడని, సాగు చేసిన వరి పంట లపై 15 రోజుల క్రితం గడ్డిమందు కొట్టి పంటను ధ్వంసం చేశాడన్నారు. 1872/3 సర్వే నంబర్‌లో ఐదు ఎకరాల భూమిని భూమిరెడ్డి అతడి కుమార్తె పేరుపై అక్రమంగా పట్టా చేసుకొని పక్కనే ఉన్న తన పొలాన్ని కూడా ఆక్ర మించే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించాడు. కలెక్టర్, ఎస్పీ స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నట్లు తెలిపాడు.

ఇసుక డంపుపై అధికారుల పంచనామా

మహదేవపూర్, అక్టోబర్ 21 : మండలకేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన డంప్ చేసిన ఇసుకను పోలీ సుల సమక్షంలో సోమవారం రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహిం చారు. సాక్షులకు విచారించి వివరాలు సేకరించారు. ప్రస్తుతం ఇసుక తహసీ ల్దార్ కార్యాలయ ఆధీనంలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. కార్య క్రమంలో ఆర్ఐ జగన్మోహన్‌రెడ్డి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ బాలరాజు, పోలీసులు పాల్గొన్నారు.

ఉరేసుకొని జార్ఖండ్‌వాసి ఆత్మహత్య

మహదేవపూర్, అక్టోబర్ 21 : చెట్టుకు ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసు కున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బిష్ణు మహత్ (40) మండలంలోని ఎడపల్లిలో గోదావరి పరీవాహక ప్రాంతంలో చేపట్టిన జియోలాజికల్ సర్వేలో పని చేసేందుకు గత 20 రోజుల క్రితం వచ్చాడు. జార్ఖండ్‌లో ఉన్నప్పుడు ఆన్‌లైన్ బెట్టింగ్ చేసే వాడని, ప్రస్తుతం పలు ఇబ్బందులతో మనస్తాపానికి గురై మూడు రోజులుగా కనిపించక పోవడం తో తోటి వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేస్తున్న క్రమంలో మండలకేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలోని అటవీ క్షేత్రం లోని చెట్టుకు విష్ణు మహత్ ఉరేసుకొని మృతి చెంది కుళ్లిపోయి ఉన్నట్లు గు ర్తించామని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బాలుడు అదృశ్యం

విష్ణు

ఏటూరునాగారం, అక్టో బర్ 21: ఏటూరునాగారం గ్రామానికి చెందిన బాలు డు విష్ణు అదృశ్యమైనట్లు ఎస్సై తాజుద్దీన్ ఒక ప్రకట నలో తెలిపారు. ఈనెల 20న ఇంటి నుంచి బయటకు వెళ్లాడని, తిరిగి రాలేదని ఆచూకీ తెలిసిన వారు 87129 70113, 87126 70090, 80964 38096 నంబర్‌లకు సమాచారం అందించాలని సూచించారు.

ఇద్దరికి గాయాలు

ములుగురూరల్, అక్టోబర్ 21: రోడ్డు ప్ర మాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన ములు గు జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. రామ చంద్రాపురం రైస్ మిల్లులో కార్మికులుగా పని చేసేందుకు బీహార్ నుంచి వచ్చిన ఇద్దరు కార్మి కులు బైక్‌పై ములుగు వచ్చి తిరిగి వెళ్తున్న క్ర మంలో మహర్షి కళాశాల సమీపంలో గుర్తు తె లియని వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలవగా చికిత్స కోసం ములుగు దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు

వాజేడు, అక్టోబర్, 21: మండలంలోని పే రూరు, అయ్యవారిపేట, ధర్మవరం తదితర గ్రామ పంచాయతీల్లోని సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం ఆ యన గ్రామాల్లో పర్యటించి ప్రజలతో ముఖా ముఖి కార్యక్రమంలో భాగంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరిం చారు. ప్రజా ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, అధికా రులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారిగా వెంకటేశ్వర్లు